తత్వసందేశము

(కీర్తనలు)

Office of the Registrar of Publications
166/3-77
JUL
Andhra Pradesh-Hyderabad.

కర్త

శ్రీ ఉమర్ అలీషా మహాకవి

Acc No
4923

శ్రీ ఉమర్ అలీషా గ్రంథమండలి
ఉమర్ అలీషా రోడ్
పిఠాపురము
(తూ॥ గో॥ జిల్లా)

1977

కాపీరైటు రిజిష్టర్డు] [వెల రూ. 2-50

స్వామి

మ॥ వరకళ్యాణ గుణుండు శ్రీ మొహియదీన్ బాష్యా గురుండాత్మ వి
దృ రహస్యేశ్వర జీవభావ విదుడధ్యాత్మైక యోగ ప్రభా
కరు కల్లోల వికీర్ణ ఘోరగుణ సంఘాతోరు సంసార సా
గర సంచార విదూరు డాతనికి సత్కళ్యాణి చాన్బీ మహా
వరలక్ష్మి తనయుండ వుంరె యలిషానామం బింది వర్తించెదన్.

... .

"ఏకో దేవస్సర్వ భూతేషు గూఢః స్వర్వవ్యాప్తీ సర్వభూతాంతరాత్మా కర్మాధ్యక్ష స్సర్వభూతాది వాసాస్సాక్షీచేతా కేవలో నిర్గుణశ్చ" - అనగా వక్కటైన యాత్మ చైతన్యమాత్రుండై ప్రకాశించును, నిట్లు ధ్యానప్రమాణ యుక్తి సాధనంబులచే సద్వస్తువాకాశ మాయాశక్తులు. జగజ్జీవేశ్వరులు, సూన్య సద్రూపములు జాతివెక్తులు, క్రమంబుగ సత్యమిథ్యారూప భేదబుద్ధులచే నెరింగి తన్ను ప్రత్యగభిన్న పరమాత్మ స్వరూపంబుగా నెరింగి వేరొండు దలంపక ॥శృ॥ తదేత్సత్యమాత్మా బ్రహ్మైవ బ్రహ్మ త్మైవాత్ర హ్యేవం, నవిచికిత్స్య మిత్యోం సత్యమాత్మైవ నృశింహెూ దేవో బ్రహ్మ భవతి, అహం బ్రహ్మాస్మి, ప్రజ్ఞానం బ్రహ్మ, అయమాత్మా బ్రహ్మ తత్వమసి, సవాఏష మహానజ ఆత్మా౽ జరో౽ మలో౽ మృతో౽ భయో బ్రహ్మనే తినేత్యాత్మ యిత్యాద్యనంత శృతులను, ॥శ్లో॥ క్షేత్ర జంచాపిమాం విద్ధి సర్వక్షేత్రేషు భారత. యేనభూతాన్య శేషేణ ద్రక్షస్యాత్మన్యధోమయి" అని గీతావాక్యము లున్ను, స్వానుభవుంబైన యాత్మయే బ్రహ్మమని ఘోషించుచున్నవి ॥శృ॥ తమేవభాం తమను భాతిసర్వం తస్యభాసా సర్వమిదం విభాతి॥ అను శృత్యర్ధ ప్రమాణమునుబట్టి యాత్మకున్ను బ్రహ్మముకున్ను, శబ్దమాత్ర భేదంబుగాని నిజమైన భేదం బొకింతయులేదు, యిది గ్రహించినవా డే మహాజ్ఞాని, వా డే మునీశ్వరుడు, వా డే జీవన్ముక్తుడు—

—•—

శ్రీ ఉమర్ అలీషా మహాకవి.

(PHOTO; 1932)

శ్రీ ఉమర్ అలీషా మహాకవి
జీవిత సంగ్రహము

శ్రీ ఉమర్ అలీషా మహాకవిగారు పీఠికాపురమున క్రి. శ. 1885 వ సం॥లో జన్మించిరి. వీరి తండ్రిగారు మహర్షి మొహియద్దీన్ భాషా గురువర్యులు. వీరి జనని చాన్బియాంబ.

వీరి తండ్రిగారు అరబ్బీ, పారశీక, సంస్కృతాంధ్ర పండితులు, ఆధ్యాత్మిక విద్యాపీఠాచార్యులు, ఆత్మవిద్యాపారంగతులు. వీరి కుటుంబము పూర్వము నుండియు భాషాపాండిత్యమునకు, అధ్యాత్మిక విద్యాసంపత్తికిని ప్రఖ్యాతి గాంచినది. శ్రీ కవిగారు చిన్ననాడే సంస్కృతాంధ్రములు విశేషముగా నభ్యసించిరి. తదుపరి అరబ్బీ పారశీ కాంగ్లభాషలు నేర్చిరి. వీరు ఆంగ్లమున వ్రాయుట, మాట్లాడుట యెఱుంగుదురు; కాని ఆంగ్ల పద్యకావ్యములందు ఎంతమాత్రము వీరికి ప్రవేశములేదు. వీరు సహజ కవులు. వీరి 14 వ వర్షమున తెనుగున ధారాళముగా కవిత్వముఁ జెప్పిరి. వీరి 18 వ యేట "మణిమాల" యను నాటకము వ్రాసి అచ్చొత్తించిరి. అది షేక్స్పియర్ మహాకవి నాటకమువలె నున్నదని అప్పటి పత్రికలు కొనియాడినవి. వీరి కనేకచోట్ల ఉద్యోగము లిచ్చెదమని ఆహ్వానించినను వాటి కంగీకరింపక భాషాసేవ దేశసేవఁ జేయుచు తమ జీవితమును గడిపిరి. వీరు 1934 వ సంవత్సరము డిశంబరు నెలలో అఖిల భారత శాసన సభకు సభ్యులైరి. ఆ పదవి వీరి మరణము వరకు నుండెను.

వీరికి **International Academy of America** వారు 1936 సంవత్సరమున **Doctor of Literature** బిరుద మొసగిరి. శ్రీ కవిగారు వంశపారంపర్యముగా వచ్చుచున్న అధ్యాత్మిక విద్యాపీఠమునకు అచార్యులై పదహారువేల జనమును శిష్యులుగా నొనర్చిరి.

వీరి యోగిక జ్ఞానమును కొనియాడుచు జ్ఞానసభాసభ్యులు వీరికి బ్రహ్మర్షి బిరుద మొసంగిరి. వీరి సతీమణి అగ్బరు బీబీగారు. వీరితో ఢిల్లీ నగరము వెళ్లి ది 5-4-35 తేదీని దివి నలంకరించిరి. ఆ దినమున ఢిల్లీ శాసనసభ మూయబడెను. వీరు గతించినప్పుడు వీరికి అయిదుగురు కుమారులు, యిరువురు కుమార్తెలు, పెక్కురు పౌత్రపౌత్రిక లుండిరి.

శ్రీ కవిగారి జీవిత చరిత్ర ప్రత్యేక పుస్తకముగా వ్రాయబడుచున్నది. వీరు రచించిన సూఫీ వేదాంతగ్రంథమందు వీరి జీవితము సంగ్రహముగా నిట్లు వ్రాసిరి.

—• స్వీయము •—

క. ఆమొహియద్దీన్ బాద్షా
నామ మహాయోగి కగ్రనందనుఁడను నా
నామహితాగమ హిత వి
ద్యామత "ఉమ్రాలిషా" మహాకవి నేనున్.

సీ. రచియించినాఁడ విభ్రాజితదివ్యప్ర
బంధముల్ పది కావ్య బంధములుగ
వ్రాసినాఁడను కల్పనాసక్త మతి పది
నాటకంబులను కర్ణాటఫక్కి
కూర్చినాఁడను కళాకోవిదుల్ కొనియాడ
నవలలు పది నవ నవల లనఁగ
తెలిగించినాఁడ నుద్దీపితాఖండ పా
రసి కావ్యములు పది రసికులలర

తే. రసము పెంపార నవధానక్రమములందు
ఆశువులయందు పాటలయందు కవిత
చెప్పినాఁడ నుపన్యాస సీమలెక్కి
యవని "ఉమ్రాలిషాకవి" యనఁగ నేను.

ఉ. రాజులఁ జూచితిన్ సుకవిరాజుల నోర్చితిఁ బేరు మ్రోయ రా
రాజులఁ గొలగంబుల విరాజితపండిత సత్కవీంద్ర వి
భ్రాజిత శాలువీబిరుద పట్టములందితి యూనివర్శిటిన్
దేజముమీఱ సభ్యుఁడయితిన్ మతబోధకుఁడైతిఁ గ్రమ్మఱన్.

ఉ. వ్యాసములున్ విమర్శనలు భావకవిత్వరసైక చారు వి
న్యాసములున్ మతాంతరమహాపరివర్తన తత్త్వరూపకో
పాసనముల్ పురాణములు వ్రాసితి భారతభూమి నే నుప
న్యాసము లిచ్చుచున్ దిరిగినాఁడను "ఉమ్రలిషా" కవీంద్రుఁడన్.

ఉ. వేలు రచించి విద్యలనుబెట్టి గడించితి పారితోషికా
ద్యాళిని వేయినూట పదియార్లను సింహతలాటముల్ మహా
ఖీలకసత్కళాకనక విశ్రుతముల్ జయభేరి మ్రోయ హిం
దాల వనీనటుత్క కని తండము లేనిటి లెక్క మాకడన్.

సీ. సాధించితిని యోగసాధనంబులు హిమా
గమ మెక్కి మత్తిని చక్కాడియాడి;
బోధించితిని జ్ఞానసాధ్వక్రమములు
చెవినిల్లుగాఁ జేసి చెప్పిచెప్పి;
సవరించితిని పెద్దసారస్వతంబును
శబ్దశాస్త్రంబులు జదివిచదివి;
చూపించితిని రాజ్యలోపంబు లాంగ్ల ప్ర
భుత్వంబు ముంగర మోపిమోపి.

తే. ఇప్పుడప్పుడె నలుబదియేండ్లపైన
దాఁటిపోయెను వయసు నీనాఁటికైన
శాంతి గలుగదు నీ కళాధ్వాంతమందు
జీవితము తెన్ను నుడిబోవు నావభోలు.

మ. నను నీజ్ఞానమహాసభాసదులు సానందాన నర్థించి "ఆ
దిని మీపూర్వపితామహుల్ గురువులై దివ్యత్వమేపారఁగా
ఘనవిజ్ఞానకళాప్రవృష్టి ప్రజహృత్కాంతారముల్ నింపి రా
మని మీ రాకృతి బోధసేయఁదగు "ఉగ్రమాలీష!" భాషాగతిన్"

మ. అని నెయ్యంబునఁ గోరఁగావిని మహాహర్షంబు సంధిల్ల నా
నని యీ జ్ఞానమహాసభాకథన మత్యంతంబు కష్టంబు మే
దిని సంసారనిమగ్నమానసులు నర్థింపంగ ప్రాధ్యంబు గా
దని యున్నంత నెఱుంగ సేతునని నే నారంభమున్ జేసితిన్.

ఉ. భారతదేశ శాసనసభా సభికత్వపదంబుఁ జేర నేఁ
గోరఁగ జ్ఞాన సభ్యులు నకుంఠితదీక్ష జగంబు మెచ్చఁగా
భూరితప స్సమాధి తమ బుద్ధిని నిల్పి జయంబుఁ దెచ్చినా
రారయ జ్ఞానశక్తికి నజాండము కంపిలుచుండు జూచితే.

చ. కవిత నెఱుంగనట్టి పృథుకాలము వ్రాసితి పుస్తకంబు లా
కవిత నెఱింగి వ్రాయుటకు గంటమురాదు నుపన్యసించు నా
దినముల విద్యతోఁ గలసి తృప్తిఘటించెడు వాని నిప్పుడో
లవము నుపన్యసించుకు లజ్జఘటించెడు నేమిచెప్పుదున్.

శా. ఢిల్లీ భారతశాసనైకసభ రూఢిన్ ప్రాతినిధ్యంబు సం
ధిల్లన్‌జేరి మహత్తరోజ్జ్వలకళాధిక్యంబు రాజిల్ల వి
ద్వల్లోకంబున రాజకీయకలనావ్యాపార పారంగతం
బెల్లన్ వేట్కను నిర్వహించుచును నే నీ గ్రంథమున్ *వ్రాసితిని.

ఉ. ఏను హిమాలయంబుపయి కెక్కి తపస్వులఁ జూచి వారి వి
జ్ఞానములన్ గ్రహించి విజనంబగుచోట రచించినాఁడ నా
నా నవ కావ్యమార్గము లనంతముగా హృదయాంతరంగ వి
జ్ఞానము విశ్వరూపముగఁ గన్పడునట్లు దృశంబు మార్చుచున్.

శా. నాలోనున్నవి నేనుజూచినవి విన్నానంబులై లోకమం
దాలోకింపఁగ రాని యీ యమరవిద్యాతత్త్వమర్మంబు లం
దేలోటున్ జనియింప దీశ్వర రహస్యైకైక మీమార్గ మే
మేలా దాచెదమంచుఁ జెప్పితిమి మీరిద్ధాత్ములై తేరఁగన్.

కం. మా తాతయుః మా తండ్రియు
ఖ్యాతిని ఆ ఖైలలీ మహాగురువర వి
ద్యాతత్త్వము నేర్చిరి త
ద్రీతుల వివరింతు యోగరీతులు తెలియున్.

—• అగ్బరాంబ •—

శా. ఆ ఢిల్లీనగరాంగ్ల శాసన సభాభ్యర్థిత్వ మర్థింపుఁ డం
చాడన్ నేను కృతార్థుఁడై జనిన నాకై వచ్చి ప్రావంబులుక్
వీడెన్ నాసతి అగ్బరాంబిక చలత్ విద్యుల్లతక్ బోలె; యీ
నాఁ డే నక్షతులు "గోరి" పై విడుచుచు న్వర్తింతు నిర్జీవినై.

ఉ. ఏను రచించినట్టి కృతు లెన్నిఁటినో విని తల్లి; తండ్రి నా
నా నవనాటక ప్రకరణంబులు నాఁడగ జూచినారు; ఢి
ల్లీ నగ రాంగ్లభారతమహీధవ శాసనసభ్య సత్పదం
బానఁగ గాంచి "అగ్బ" రమరాలయమేగె వెలుగుచుక్కయై.

---

*సూఫీవేదాంతదర్శము

శా. ఎన్నోబాధలు బొందుచుండు మని న న్నీభూమివర్జించి యీ
పున్నెంపుంగని అగ్బరేఁగె దివికిన్ బూర్ణేందు బిరబంబు వా
ర్ధి న్నిద్రింపంగ బోయినట్లిక మహాంధీభూత మాలిన్య సం
ఛన్నాస్మస్మన్వినిషిద్ధజీవిత మభావం బెన్నినా ళ్లుండినన్.

సీ. ఏమాట చెప్పిన నెదురాడఁగా లేదు
పరమసాధ్వీత్వంబు వరలుకతన
ప్రాణాల నర్పించి పరిచర్యలను జేసె
పరమహర్షంబు ముందరను నిలువ
కలిమిలేములను నొక్కటిగాఁగ గణియించె
నిత్యకల్యాణంబు నెలకొనంగ
ఏవురు కొడుకుల నిద్దరు కూఁతుల
ననిశంబు దీవించు నాత్మశాంతి

తే. ప్రతిదినంబు చదువు ఖురాన్నమాజు
శౌచశీలాన నలువది వత్సరములు
ధరణి జీవించి స్వర్గాన కరిగె అగ్బ
రాంబ దివిజులు నీరాజనంబులిడఁగ.

చం. పరమపవిత్ర యీ వెలది పండితురాలు నితాంత సత్యసం
భరిత రసాత్మక ప్రకృతి వడ్డికిబారెడు ప్రేమమూర్తి సుం
దర సముపాసితం బయిన ధర్మపదంబును సంతరించి యీ
శ్వరునెడ నగ్బరాంబ కడు ప్రార్థనసేయుచు నెల్లవేళలన్.

శా. పల్లెన్ బుట్టిన ఢిల్లీలో బ్రిటిషుసామ్రాజ్యంబు పాలించు వా
రెల్లన్ వచ్చి సమాధిజేసిరి భవన్మృత్యున్ విచారించి యో
పుల్లాబ్జానన "అగ్బరాంబిక" భవత్పుణ్యంబు దేశాల రా
జిల్లన్ విచ్చిన కుండఁబోలె వెస నే జీరాడుచున్నా నిటన్.

చం. హృదయము ముక్కలౌనటుల నేడ్చుచుఁ గన్నులనీరు కాల్వలై
చెదఁగ నిన్నులోకములఁ జేరుటకంటె సమాధితోంటి నీ
సదనము జేరు మార్గము విచారణజేయుట లెస్సయైహి కా
స్పద విభవానుషంగభవబంధమువాసిన నిన్ను చూడఁగన్.

శ్రీ హుస్సేన్ షా కవి
విజ్ఞాన విద్యా పీఠాచార్య
పి ఠా పు ర ము.



శ్రీ విజ్ఞాన విద్యా పీఠాశ్రమము, పిఠాపురం.

విషయసూచిక

		పుట
1.	పూజ	1
2.	ధ్యానము ౧	2
3.	నివేదనము	2
4.	తత్వము	4
5.	కలిసంహారము	7
6.	గాలిపాట	9
7.	నిర్వాణ గీతము	10
8.	హారతి	13
9.	నిరాశ	14
10.	జీవుని కథనము	17
11.	అన్వేషణము	20
12.	వచ్చివచ్చేదాక	24
13.	తోట్టిపాట	28
	అనుబంధము	
14.	ప్రబోధము	38
15.	ధ్యానము ౨	40
16	ప్రార్థన ౧	40
17.	ధర్మము	42
18.	దీక్ష	42
19.	మేరాజ్	44
20.	ప్రార్థన ౨	45
21.	ఈశ్వరుఁడు	49
22.	మంత్రిపుష్పం	50
23.	Dr. Umer Ali Shah Telugu Poet of Andhra	51

తత్వసందేశము

కం. అనఘుం డీశ్వరుఁ డొక్కం
డని ఏమహామద్ రసూ లజాండములోఁ జాఁ
టెను ఆతేజమును సదా
మనమునఁ దర్శించి నేనమస్సులొనర్తున్.

పూజ

1

విరులు కరముల తెండో
తరియింప మీహృదయ
సరసి లోవల త్రెంపి ॥వి॥

2

తెఱచియున్నదిస్వామి । పరమార్థమందిరము
పరఁగు జ్ఞానప్రదీప । పంక్తితమమును బాప
కరుణారసము వెల్లి
విరియుచున్నదిభక్తి ॥విరు॥

3

తడవేల చీఁకటుల । పడరానికష్టాలఁ
బడిమాయ యనుకడలి । కడతేరకున్నారు
చెడనట్టి యీకాంతి
పడవెక్కి దాఁటెదరు ॥విరు॥

4

చననేల పాపాల । మనరానిదుఃఖాల
గని కృంగి కృంగి మే । దిని బుట్టివ్యసనాల

మునిఁగిపోవుట చాల
తునిఁగిపోవుట మేల ॥విరు॥

5

స్వాగతంబిడి చేయి । చాచి రమ్మనుచుండె
ఆ గురుస్థానమున । కాకాంతి ధామమున
కేగి ఉంరలిపాతో
భాగధేయము గాంచి ॥విరు॥

ధ్యానము

1

అజ్ఞానపు తెరలో నా । హరి తోఁచెను చూడు
జిజ్ఞాసను మబ్బున నెల । చెన్నారెను నేఁడు

2

కన్నీళ్లను దావాగ్ని । కణజాలము గలదు
ఖన్నుల యెదరుధిరములో । కెరటంబులు గలవు

3

రాధానయ నాబ్జములకు । రవియుదయించినను
మాధవుఁడే యగపడు నిను । వీధులు వెలుఁగఁగను

4

శుక్తికలో ముత్యమ్ములు । శోభిల్లుచు నుండె
భక్తిని ఉమరలిపాకవి । భగవంతుఁడె నిండె

నివేదనము

1

ఏమియ్యఁగలను । స్వామికి నేను
ఏమియ్యఁగలను

ఈమహిలో సార్వ । భౌముఁడవు నీవు
ఈమహిమలో వట్టి । నిఱుపేదను నేను ॥ఏ॥

2

నినుఁజేర మఱచి । మాయనువదల
కొనలేక వెఱచి
కనక కిరీటాలు । ఎనలేని భాగ్యాలు
గొన దోసిళ్లను । బోయి నినువదలుకొన్న ॥నేనే॥

3

పృధువసువులను । మాపై గురిసి
పృధివినిండఁ గను
శిధిలము కానట్టి । నిధులెన్నో కూర్చితివి
విధి! నీకర్పణసేయ । కథముఁడ పతితుఁడనై ॥ఏ॥

4

జగములునీవె । సచరాచర
మగువసుధవీవె
అగపడని స్వర్గాలు । దిగువున్నలోకాలు
గగనవీథులు నీవె । తెగినీది కానీది ॥ఏ॥

5

ప్రణవరూపుఁడవు । సర్వమునీలో
నణఁచి యగపడవు
గుణములలోఁ బుట్టి । అణువులలో మెట్టి
తృణములు చేఁ బట్టి । మణు లని చెప్పి ॥నేనే॥

6

ప్రతిదిన దినము । ఈదుఃఖము
బాధించు నెదను

బ్రతికినన్నాళ్లు నీ । పదముల శిర ముంచి
గతినీవెయని రెండు । కన్నీళ్ల కన్న ॥ నే నే॥

7

నిను జూచు కొఱకు । కన్నులు కాయ
అను గాచెనాకు
మనసుపై తెరఁదీసి । గనిన ఉమరలిపాను
గనిన తీరున గనుమా । ఖై లలిగురు దేవ ॥వ॥

తత్త్వము

1

వెఱ్ఱులై తిరిగెదరు జనులార
నిజమింత దెలియక వెఱ్ఱులై తిరిగెదరు జనులార,
మఱ్ఱికిరువది యైదుకొమ్మలు
తొఱ్ఱలారయతొమ్మిదున్నవి
సఱ్ఱు సఱ్ఱుఁ తిరుగుపక్షి
తుఱ్ఱు మని పోశేను మిథ్య ॥వె॥

2

ఏడు కొండలుచుట్టి కుండలి
పాడుచున్నది ప్రణవనాదము
తోడనే మనసనెడు చేటిక
యాడుచున్నది జీవనాటిక ॥వె॥

3

పంచకోశము లనుసరించి
పంచవాయువులను నటించి
పంచవిషయములను కలంచి
సంచరించెడు హంస నెఱుఁగక ॥వె॥

4

సుందరంబగు సరసులోపల
మందిరం బొకటున్నదదిగో
అందులోపల వెలుఁగు దీవము
ముందు నిలిచిన చక్రి నరయక ॥వె॥

5

ఒక్క చూపునఁ గాంచితేను
ఒక్క మాటను తెలిసితేను
ఒక్క జ్యోతిని నిలిచితేను
నిక్కముగ తను దెలియఁగలరు ॥వె॥

6

చంద్రుఁ డెవరు చుక్క లెవరు
ఇంద్రుఁ డెవరు ఈశుఁ డెవరు
ఇంద్రియంబులు కట్టిచూచితె
యిన్ని తానై యుండలేద ॥వె॥

7

బంతిచెట్టు పసరుదైనా
బంతిపువ్వు పసిమిదాను
అంతె చూడు నరుఁడుగూడ
వింతగా హరి యగును నిజము ॥వె॥

8

నీటిచుక్క ముత్యమైతే
కేటియెంగిలి తేనెయైతే
నూటితప్పని గురుని మంత్రము
కోటిసూర్యుల కాంతికాద ॥వె॥

9

బురదలోపల పద్మమైతె
ఉఱుములోపల మెఱుపు మెఱసితె
తరువులోపల నగ్నియుంటె
నరునిలో దేవుండు గలఁడు ॥వె॥

10

ఆకసంబున నల్లమబ్బు
తోఁకచుక్కను తళుకుబెళుకు
వేకువందున నెఱ్ఱకాంతి
మీకు సంసారంబు లంతె ॥వె॥

11

ఒకటిలో నొక సంఖ్యయున్నది
ఒకటిలేక సంఖ్య లేదు
ఒకటి పుట్టిన చోటు మనకు
ఊహకూడ చొఱకయున్నది ॥వె॥

12

ఆదియందున నీవె యుంటివ
నాదియందున నీవె గలవా
వేదభావము తెలిసితే నిః
ఖేదబ్రహ్మము తానెగాదా ॥వె॥

13

దీనిభావము తెలియవలసిన
పూని ఉం రాలీష కవివలె
జ్ఞాని (శ్రీ) యా ఖై లలీగురు
స్వామి పాదము బట్టవలయును ॥వె॥

కలిసంహారవం

1

రారేమి అక్కలారా
ద్వారాలు తీయరేలా
క్రూరుఁడౌకలి కల్కికి
ప్రారంభమయ్యె
పోరు మిన్నులు ముట్టఁగ ॥రా॥

2

నిప్పులు గురిసె నభము
అప్పుల ముంచె జగము
విప్పి విప్పని బంధాలు
తప్పించుకొనుచు
చప్పుచప్పున పరువెత్తి ॥రా॥

3

ఏళ్లన్ని పొంగె నందు
ఊళ్లన్ని మునిఁగే ముందు
బళ్ల బాటలు కల్గు నా
కళ్లారఁ జూచి
వెళ్లు వెళ్లుఁడు బైటకు ॥రా॥

4

చీఁకట్లు దిశలు నిండె
వాకళ్ల మంచు పండె
వేకువ యింక రాదేమో
ఆకాశవీధి
తోకచుక్కలు కన్నారా ॥రా॥

5

నాగళ్లు దున్నినట్టి
రాగాల మబ్బు మళ్ల
దాఁగి చంద్రుఁడు మింటను
ఆ గంటలోన
తూఁగి చుక్కలు రాలెను ॥రా॥

6

చదలేటి యంచపిండు
కదలేటి మబ్బుకొండ
కెదురు ఱెక్కలు ఉవ్వఁగ
రుధిరంబు గురిసె
నదులై లోకము ముంచఁగ ॥రా॥

7

పాతేటి యేటియడుగు
జాతేటి నెలల వెలుఁగు
కేతి చూచిన చెంగలువ
గోరింటలోను
దూతి నింపెను నెత్తురులు ॥రా॥

8

పాతాళవీధి కేఁగి
లోతైన జలధి దాఁగి
భీతిఁ గలిగెడు లోకాల
కేతెంచి వచ్చె
దూతి కర్ఘ్యము లియ్యరె ॥రా॥

9

కలి కల్కి యుద్ధమంటె
తలకట్టు విప్పి కట్టె

కలికి కెంతటి రోష మెు
అల యాదిశక్తి
చలము గెలిచెను చూడఁగా ॥రా॥

10

ఈ కల్ప మంత మెుందు
ఆ కల్కి రాజ్యమందు
(శ్రీ) కయి ఉం రలిపాకవి
కా ఖ్యై లలీషుఁ
డీ కథార్థము చెప్పను ॥రా॥

గాలిపాట

1

నే నెవ్వరో మేన । తా నెవ్వరో తెలియఁబోదు
కానరాని కోన । లోనుండి యేనాడో
ఈనాడు ఈ నర । జన్మమెత్తి
నే నని గర్వించి । యేదో ఒక్కనాడు
చెప్పిపోవుట కిది । చెప్పి వచ్చినదా ॥నే॥

2

రేయెల్ల వెన్నెల । గాయుచు చరమాద్రి
బోయి మోమును వాంచి । చందమామ
యే యాసు ఆమెతో యెఱిగించెనో మనకు
చెప్పిపోవుట కిది । చెప్పి వచ్చినదా ॥నే॥

3

పూలవాసన లెన్నో । మోసి తెచ్చిన
చల్లఁగాలి యొడలు । పులకరింపజేసి

ఆలోచింపుచునుండు । నంతలో ఏదిశకో
చెప్పిపోవుట కిది । చెప్పి వచ్చినదా ॥నే॥

4

కలిమి తానై వచ్చి । కలధౌతసౌధాల
నిలిపి యుయ్యాలలందు । నూపియూపి
కలగన్న చందాన । నిలయమా క్షణములో
చెప్పిపోవుట కిది । చెప్పి వచ్చినదా ॥నే॥

5

వనములో పక్షులు । వసియించి యానంద
మున గూడి తమతమ । పాటపాడి
దినము గ్రుంకంజూచి । దిగులొంది గూండ్లకు
చెప్పిపోవుట కవి । చెప్పి వచ్చినవా ॥నే॥

6

నీలమేఘములందు । నిలిచి వెన్నెలకన్న
మేలైన కాంతుల । మెఱసి మెఱసి
కాలగర్భములోన । ఫాలై యగపడకుండగ
చెప్పిపోవుట కిది । చెప్పి వచ్చినదా ॥నే॥

7

అకలంకు డైనట్టి । ఆ ఖయిలలీ గురుని
ప్రకటించు మంత్రాల । పాడి పాడి
ఇక రాని యీకర్మ । ఉం రాలిపోకవికి
చెప్పిపోవుట కిది । చెప్పి వచ్చినదా ॥నే॥

నిర్వాణగీతము

1

తుది మీా రేగతికిం బోదురో-మీా రేగతికింబోదురో
తుది మీా రేగతికిం బోయి

తత్వ సందేశము

మొదలు తెలియని యా యగోచర
పదము నిర్వాణంబు ననియెడు
సదనమునకో – శూన్యమునకో
కదలిపోయి చూడనుంటిరి
ఈ దృశ్యమంతా
వదలి వేసి వెడలనుంటిరి
అది మహా యపవర్గమార్గము
ఇది ఇహాన కుపాధివర్గము
ఇది తొలంగిన లేదుమోక్షము
ఉదకమై వర్షించి నేలకు ॥తుది॥

2

ఇహము చూచి వదల నేరరు
ఇందున్న మోహా
మహిమ లేమొ పలుకఁబోవరు
మహి మహా భాగ్యములు దుఃఖ
సహితమైనను పూలవన మని
బహువిధంబుల పొగడి కర్మ
కుహరములలోఁ జిక్కి పాప
రహితమైన పదవి బాసితిరి
అందున్న జ్ఞాన
మహితమైన తెరవుపీడితిరి
దహన సంస్కారమున తనువు
తుహిన కణముగ నెగిరిపోవ
విహితులాపై రారు మీ కే
గుహనో గర్భములోనో గూలి ॥తుది॥

3

ఆకలంబులు కదలుచుండును
అందున్న జీవి
వ్యాకులంబును బొందుచుండును
మీకు వానికి భేదమేమి
శోకమోహ భయావకాశము
లేకమే గడ దృశ్యమగు నీ
లోకమందలి యెల్ల వారికి
ఆకులోపల ఆకు నేననుచు
అందున్న తన వి
వేకమందున నాత్మగలదనుచు
ఆ కళాలోకంబులో నా
లోకనంబును జేయఁగలిగెడు
మైకమున నీశ్వరునిఁ గాంతురు
లేకపోతే జారిపోయి ॥తుది॥

4

తనువు నేనని విడువనోపరు
నూరేండ్లు బ్రతికిన
తనకు తానై తెలియఁజాలరు
తనువు మీరే మనము మీరే
కనులలోపల పాప మీరే
తను నెఱింగిన తత్వమంచు
తనకు తానే తెలియుచుండ
తనువు వేరే చాయ నేరదు
దృశ్యమున మీరు

గనిన మరణము మరణమేగాదు
వినుఁడు రజ్జువు సర్పమునుగాని
కనులు తెఱచియు భ్రాంతివిడచిన
గనిన నొక్కటె రెండుగాదు
తనువు జీవుల కల్లెఱుంగుఁడు ॥తుది॥

5

ఒక్కమాటలో నెఱుంగుడీ
మీరున్న చోటు
ఒక్కనూటిలోన పొందుడీ
ఇక్కడక్కడ వెలుఁగు జీవుం
డొక్కఁడే దేహమిది ప్రకృతి
నిక్కముగ ఛాయాస్వరూపము
లెక్కలేనిది దీనితీరును
దక్కి శ్రీయా ఖైలలీగురుని
పదకమలములకు
మ్రొక్కి ఉంరాలీమకవి గతిని
చుక్కలిలపై రాలినను భువి
ప్రక్కలైనను మానకేనను
ముక్క తెలిసేదాక సాధన
చక్కగా గావింప కుండిన ॥తుది॥

హారతి

హారతి జయజయ హారతి
శ్రీ గురుదేవ ॥హా॥
గైకొనుము స్వామి

1

నీరాజనములు నీ । పేరు పేరునఁ గూర్చి
ఆరాధించుచు భక్తి । నర్పించు కర్పూర ॥హా॥

2

పరమభక్తులు జ్ఞాన । భరిత సాధ్వీమణులు
కరములు మోడ్చి యీ । విరి వళ్లెరమునిచ్చు ॥హా॥

3

పరతత్వ తేజమున । వరములు మాకిచ్చి
యరయు ముమరలిపాను । నరసి నట్టుల నిదిగో ॥హా॥

నిరాశ

1

ఎవ్వరికి లోకమందు
ఎవ్వటికి ఏమిగలదో
ఎవ్వరికి ఏమియెఱుక
ఎఱుకఁ జేప్పేవారు కలర –
ఎఱుకఁ జెప్పేవారు కలర –
మఱుఁగు విప్పేవారు కలర ॥ఎవ్వ॥

2

ఏమికర్మఁ జేసినాను
ఈశ్వరునిలో నున్న నేను
భూమిపైని బుట్టి మాయను
బురదలోను పొర్లి పోవ ॥ఎవ్వ॥

3

ఎందుకు ఈ నగునిజన్మ
ఎందుకు ఈ నరునికర్మ

ముందుకు పీసజాక మున్నదా
ముప్పాగడిచే దాక నిజమా ॥ఎవ్వ॥

4

పూవు నైతె కొన్నినాళ్లు
తావి విరిసి సొగసుమీాటి
భావ వీధుల సంచరించి
బట్టియుందును వాడినిగాని ॥ఎవ్వ॥

5

రాయినైతే రప్పనైతే
కాయనైతే కసరునైతే
ఏయుపాయము చేతనో నే
నా యనంతుని బట్టియుందును ॥ఎవ్వ॥

6

మంచి చేసిన పనికిరాదు
మంచి వదలిన పనికిరాదు
మంచి చెడ్డల ఫలములను నా
సించ కుండ నుండలేము ॥ఎవ్వ॥

7

పాలుపోసి పెంచుచున్న
వారె కీడు కోరవచ్చు
కాలమందె మేలు లేదు
మేలుజేసి యేడ్వనేల ॥ఎవ్వ॥

8

ఒరుల కపకృతి సేయకున్న
ఒరుల ధనములు ముట్టకున్న

నరులు బాధలు పెట్టుదురు పు
వ్కరుఁడు నలుని పెట్టినట్లు ॥ఎవ్వ॥

9

ఆకసమునఁ దిరుగుచున్న
లోకమునకు మిత్రులైన
రాక చంద్రుని సూర్యుని యా
రాహుకేతులు మ్రింగుచుంద్రు ॥ఎవ్వ॥

10

రాముఁడు రారాజె గాని
రావణునితో రట్టుదగిలి
భామను విడనాడి యెన్నో
బాములను బడి బ్రతుకవలసె ॥ఎవ్వ॥

11

నేను దేవుం డన్ననాఁడె
మానుసూరు* ని ఉరినిదీసిరి
మేనులో దేవుండు లేఁడ
నేను దేవున కన్య మగుదునా ॥ఎవ్వ॥

12

సార్థవాహులు అపుడె గమ్య
స్థానమునకుఁ జేరుచుండిరి
అర్థవాదమందు నేను ని
రర్థకముగ వెనుకఁ బడితిని ॥ఎవ్వ॥

13

కలిమి యెల్లకాల ముండి
కాలమునకు పనికిరాదు

* అహం బ్రహ్మాస్మి అన్న ముస్లింయోగి మన్సూరు.

తెలిసి ఉమరాలిషా కవి
తెలియఁ జెప్పెను తెలిసికొనుఁడీ ॥ఎవ్వ॥

జీవుని కథనము

జీవుని కథనము జెప్పెద వినుము
ఈ విశ్వమును జేరఁగ వచ్చిన త్రోవ ॥జీ॥

1

ఆ విరాట్టునుండి ఆనాఁడు తెగిపోయి
ఆవిర్భవించి మర్త్యాకార మందఁగ
చావు పుట్టుక లనెడు ద్వైధీ
భావములఁ బడి జడుని కైవడి
కేవలాజ్ఞానాంధకారమె
తావలంబగు తనువు తానను ॥జీ॥

2

ఈ పంచభూతాల నిమిడిన విషయాల
ప్రాపుజేరి ప్రపంచములోపల
ఆపద లనుభవింపగను జన్మించి స
ద్రూపము చెడి యేదో రూపము గైకొని
కాపురము జేయుచును సతి సుత
రూప తాపత్రయములను బడి
ఆ పరబ్రహ్మస్వరూప మ
హా పదార్థము మఱచి తిరిగెడు ॥జీ॥

3

శారీరకవు సౌరు కారణమగు తీరు
కోరి పుత్ర దారేషణావస్థల

మీఱఁగలేక సంసార ఘోర పారా
వార మీఁదు దారి నేరక గాఢాంధ
కార మగు ప్రారబ్ధ కర్మా
గారమున జడుఁ డగుచు తొంబది
యాఱు చక్రము లున్న తనువును
ఈ రథంబును నడుపుచున్న ॥జీ॥

4

రేలని పగలని కాలచక్రములోని
కీలు తెలియలే కాత్రిపాత్రై కల
కాలము విషయసౌఖ్యాళి నోలలాడి
యీ లోకమే నిజమం
చాలోచించి యెపుడో
కూలి యీ తిరుగలిని బోలెడు
కాలనిహతిని బూడిదై తుద
ఘూళిధూసరములను గలిసి వి
శాల విశ్వము విడిచిపోయే ॥జీ॥

5

మాయయు ఆ ప్రతి ఛాయయు గల యుపా
దేయమైన యీ కాయమే యీ యవి
ద్యాయుత మగు దేహావరణ విక్షేప
మై యొప్పు; కూటస్థమై యున్న పరమాత్మ
కీ యుపాధియు నింద్రియంబులు
నీ రజస్సత్వాది గుణములు
నే యవస్థల నంట కిది జల
తోయజంబుల తీరు దనరు ॥జీ॥

6

అణురూపముగ మారి జనని గర్భముఁజేరి
జననమొంది బాలేందు బింబాకృతి
దినదినము పెఱిగి జీవన నాట్యరంగమున
జని కాలుమోపి నర్తనము జేయుచు స్వీయ
ఘన మహాచరితంబు బాడుచు
వినుచు నీ మూన్నాళ్ళ బ్రతుకును
గనుచు నిది తనదనుచు తుది కల
గను విధంబున విడిచి నడిచే ॥జీ॥

7

ఈ కర్మవాంఛల చీకాకుపడి చాల
శోక మోహ భయైకమా నూహల
ఆకాశమునకు భూలోకంబునకు త్రాళ్ళ
తో కట్టి యూగఁగ ప్రాకి ప్రాకి యెపుడో
ఈ కళేబర మిచట విడచియు
నాకమ్మున కేకాకియై యా
భీకరములగు పథములను బడి
పోక మునుపే తెలిసికొనుటకు ॥జీ॥

8

ఆఱాఱు తత్వాల మీఱీన యోంకారా
కారమైన యాకార మె జీవుఁడు
ఆరూఢి సుషుమ్నా దారి నిమ్మరిముల్లు
తీరు మెఱయుచు మారిని జేరు ధారణయందు
ఆ రహస్యము తెలిసి ఉమ
శాలిపాకవి వలెను సాధకు

డాతి తేతి వివాద మణచియు
నూరకొను నానందమందుచు ॥జీ॥

♦ ♦ ♦

(శ్రీవాణీశా అనువరుస)

1

ఓ కారుణ్యా గణ్యా శరణ్యా
ప్రపుణ్యా ॥శ్రీకా॥
లోకవందిత హిత । శ్రీకరా శ్రిత
లోకపాలకా మమ్ము కా । పాడుమి కా భయ నాశ కా ॥ఓ॥

2

పాప తాపములుడుప । నాపదలను బాప
రూపమెత్తువాఁడా । దీపించు ప్రోడా
కాపాడు తోఁడా । మాపాలి లేఁడా

3

సూర్యచంద్రుల వల్ల । శోభిల్లెడి వెల్ల
కార్యములను నీవై । శ్వర్యముల తావై
ఆర్య గుణఖనివై । ఉమ్రాలిప నుతివై

అన్వేషణము

1

ఎఱుఁగుట యెట్టులో
హరి నెఱుఁగుట యెట్టులో
తెఱ విదె యని మఱుగూ
నెరసై మెరపై యిరులను బాపెడు హరి ॥నెఱు॥

2

దురిత భవంబులు। దురిమియు మాయా
వరణ మెల్ల ద్రోసి నీ। చరణాబ్జ
యుగంబుల మోసి
శిరమిడి జోహారులు జేసి
అఱువది నాలుగు విద్యలు వచ్చిన
తఱగని రాజ్యములెన్నో యున్న
తెఱగావల నున్న నిన్ను జూడన్
తరమాయని యడిచెద రహహా ॥యెఱు॥

3

చిల్లర పూజలుసేయ నా
యుల్ల మొల్లదేమో దేవా రా
జిల్లెదీవు జగమీవయై
యెల్లలోకములను బ్రోవ
తల్లివగుచు తండ్రివగుచు
కంటికి ఱెప్పవోలె
నెల్ల వేళ నెంతో చల్లగఁ బ్రోచెదు
వెల్లడవక పసిపిల్లలట్లు మమ్ము
జూచెదైనను ॥ఎఱు॥

4

జపములు తపములు నుపవాసంబులు
అపరిమితముగా సలిపి ని
ష్కపటంబుగ నిస్పృద నిలిపి
యెవుడును లక్ష్యార్థము కలిపి
విపుల భవన్మహనీయ మహాకృతి
విపరీతోన్నతి విశ్వమయంబును

నెపమున సచరాచరములలో నీ
కృపకయి దోసిలునొగ్గుచు వేడిన ॥ఎఱు॥

5

ఆపద లందున నడ్డై చేయిడి
లేవువాడ వీవె నీ
రూ పిది యని తెలిసెడు తావే
తోపదు నీ వీధర లేవే
తాపత్రయములఁ బడి చెడిపోయే
కాపురుషావళి నైనను గాచెడి
భూపతి వని పొగడెద రందరు
పాపహరణ పరమపురుషుని ॥ఎఱు॥

6

ఎందఱినో కనుఁగొంటి, నా
ముందుదారిఁ గోరిస్వామి, వా
రంద రేవో వచియించి నా
రంకు గానఁబడ వదేమి
ఇందుగలవ అందు లేవ
అందరు నీవకావ
సందియంబు లాత్మన్
జెందక నిన్నెదలోనఁ జూచి యా
నంద మొందు ఉమ్మరాలిపా వలె ॥ఎఱు॥

(ఏకతాళము)

మానవ జీవిత మేతీరు మారునో
గానరా దెవ్వారికి

ఆనంద మొప్పారు । అతిశయముల మీారు
    ఏనాఁడో పడిపోవును ॥మాన॥
ఆనాఁడు దుఃఖాల మేఘాలు వర్షించు
    మానస మను బీళ్లు । మునిగి నీరయిపోవు ॥మాన॥
ఏలాటి చిత్రాలు । కాలగర్భమునందు
    గ్రాలి రానున్నవో - ॥మాన॥
ఫాల ఫలకమందు వ్రాలు జరిగి తీరు
    ఏలాటి యుత్నాలు నేలపాలై పోవు ॥మాన॥
తెలివితేటలు నున్న కలిమి పోయెడునాఁడు
    గవ్వకు మారవుగా।గుడ్డి గవ్వకు మారవుగా॥మాన॥
ఖులుఁ డని యనిపించు । తుఁబవా యని తిట్టించు
    ఇలు వెళ్ళఁగొట్టించు । కలవంటి దీబ్రతుకు ॥మాన॥

* * *

ఇవిగో పూవులు స్వామి
ఇవిగో లాజలు స్వామి
ఇవిగో పూజలు స్వామి
ఇవి గైకోన వదేమి
నా సామి
నా లేమి
నే నేమి
ఈయగలను-నీకు
ఇయ్యగా గలను-
    మనసు నే
వేలు భక్తులు నీకు
వేలు పూజలు నీకు

వేలు మ్రొక్కులు నీకు
నీలోన నే నొక్క
నెరసూ నైన కాను.

వచ్చి వచ్చేదాక

1

వచ్చి వచ్చేదాక
వచ్చి వాయెత్తి పిలిచావు
వచ్చి వాకొట్టి వేసావు
వచ్చి వాపోయి తిరిగావు
వస్తే చూపిందేమి
వస్తే చెప్పిందేమి
ఒక మాటలో నైన
ఊసు చెప్పావ
ఒక పాటలో నైన
మరుగు విప్పావ.

2

వెలగొన్న ముత్యాలు
తలఁబ్రాలు బోసితే
అలకా పురాలన్ని
అగపర్తు నన్నావు
ఊర్ధ్వలోకాలన్ని
వెలిబుత్తు నన్నావు

3

పాటేటి యేటిలో
పారాణి అగపడితె

ఆ రూప మెవరిదో
అడిగిచెప్పావ; మాకా
అడుగు చూపావ; మా
నుడులు విన్నావ.

4

గంగ పొంగే చోట
సింగారు ఆ తల్లి
నింగి మెఱసేలాగ
తొంగి చూచాను—
ఆ చూచే—
త్రోవ చెప్పావ— ఆ
క్రేవ తొక్కావ—

5

ఆ వెండి కొండపై
ఆ స్వర్గ మగపడితె
దేవతా కలశాల
తే నిచ్చినావ! ఆ
దేవతా గానాల
విన నిచ్చినావ. స్వామి!

6

ఆ పర్వతాలలో
ఆ పరంజ్యోతిలో
రూపించు నీ రూపు
చూపవచ్చావ—అది
చూడ నిచ్చావ—ఆ సొంత
మది—చూడ నిచ్చావ.

7

మంచు కొండలెక్కి—
నించోని చూచి పా
పంచాల పాతాళమునకు
పోయావు; మా
కథలె విడిచావు.

8

బాట పొడవున వన
స్పతులు వస్తూవుంటె
మాటలాడే విధము
మాకు చెప్పావ—మా
మనసు నిలిపావ.

9

చీకట్ల చదలేటి
వాకిళ్ళ తలుపులు
నాకవాసులు తీసి
మాకేసి చూచితె.
ఆ కబురు
మాకు చెప్పావ-మా
మాట తలచావ.

10

ఆ చిత్ర చిత్రాలు
ఆ చెంచు గూడాలు
ఆ చాటు మాటులు
చూడ నిచ్చావ—
అడగ నిచ్చావ.

తత్వ సందేశము

11

రాగాల వీధుల్లో
నాగ స్వరాలలో
మూగవాళ్ళగ పెట్టి
లాగి వేశావె–ము
మ్మాగ నిచ్చావె–నిమిష
మాగ నిచ్చావె–

12

కురుపాండు యుద్ధాల
క్రొన్నెత్తు టేరుల
చెరువులను నిర్మించి
చెప్పి గీతాలు–ఆడి
తప్పి పోయావు–

13

కడలి కెరటాలెక్కి
సుడులలో పడవైచి
నడిదారి హారిచేరి
అర్థించినాము నిన్ను
దర్శించినాము.

14

ఈ జీవ యాత్రలో
నే జేయు యాత్రల
పూజించు నా స్వామి
ఆలిపా పొమ్మన్నరాడా.

♦ ♦ ♦

1

నిను గనుగొన నా మనము తపించె నన్
గనుగొన వపార కరుణా భరణా ॥నిను॥

2

అన్నియు నీవని అర్పణ జేసితి
నన్నెడ బాయుట న్యాయమాస్వామి ॥నిను॥

3

నీలో నే నొక నెరసును కానో
ఆలోచింపుము ఐక్యముజెంద ॥నిను॥

4

నావా రెవ్వరు నీవే కావా
ఆవలగల నాతావే నీవని ॥నిను॥

5

హృదయము వీణాకృతి కృతిపాడుచు
అదె నినుబిలుచు నుంరాలీపావలె ॥నిను॥

తొట్టి పాట

1

శ్రీమీర వరము లిడఁగా
భక్తు లదె ముకుళితాంజలి వేడఁగా
ఆ మహాస్వామి కలికి
అవతార మెత్త సంకల్పించెను ॥శ్రీ॥

2

స్వర్గీయ దివిజ కోటి
నిర్గమన విధము లేర్పడఁజెప్పెను;
భర్గు లింద్రాదు లవుడు
అర్గి రాయాదేశ రారాజులై ॥శ్రీ॥

3

కల్ప వృక్షపు పంక్తులు
కనక కామధేనుల మందలు
వేల్పు వైజ్ఞానికులుగా
శే కెత్త దిశలకై । సాయించిరీ ॥శ్రీ॥

4

అమృత వాహిని కురియుగా
సమకట్టై మెరవుమెరసిన తీరుగా
తమసులిల దిగజాతెను
విమల వాఃపూరముల్ విరజిమ్మెను ॥శ్రీ॥

5

గగనాల ఘంట మ్రోగె
నిగమాల నుడులుమార్మ్రోయించెను
యుగయుగాంతర సంధిగాఁ
దగుననుచు ప్రజలు నాకర్ణించిరీ ॥శ్రీ॥

6

ఆకాస యానములను
అంబుధుల గర్భాల భేదించియు
రాకాశశాంకుఁ డనఁగా
లోకాన బాలుఁడై జన్మించెను ॥శ్రీ॥

7

ఈబిడ్డ డై వాతృకుండు
ఈబుసుత లోకాల నేలు ప్రభుఁడు
ఈబాల శశిబింబమా
మాపాలి పెన్నిధగ రూపించెను ॥శ్రీ॥

8

సూర్యచంద్రులు నేత్రముల్
ఫాలంబు కుజ్మండలము చూడఁగా
శౌర్యంబు సొంపారఁగా
నవ్వువెన్నెల నవ్వి నవ్వించెను ॥శ్రీ॥

9

దృష్టివేటికి తగులును
దుష్టసంహార కరుఁడుగఁ బుట్టెను
అష్టకాంతల తోడను
ఆవిర్భవించె హరి అవతారమై ॥శ్రీ॥

10

నాదాది బిందాదియూ
కళాది ప్రణవాది ఆదిత్యులూ
ఆదిఫాలదరీలు
నాగకన్యలు లాలియని పాడిరి ॥శ్రీ॥

11

ఈ రేడులోకములకు
ఈ రేడు సిరులు గురియును నేఁడుగా
ఆరామ లెల్ల తోడై
గారాబుపట్టి తొట్టిని బెట్టిరి ॥శ్రీ॥

12

జయహారతుల నిచ్చియు
పళ్యాల ఫలహారములు పంచుచూ
నయగాన కళలు చెలఁగా
హైహాయలుపాడి అభివర్ణించిరి ॥శ్రీ॥

13

పాడిపంటలు పండునింకా
పాలేరు లేరులై పపారగా
తోడునీడై ధర్మము
కాపాడు మాకాతఁ డాదర్శమై ॥శ్రీ॥

14

నిత్యకళ్యాణ మింటా
పచ్చతోరణాలు వ్రేలుచు నుండఁగా
సత్యదేవత లెల్లరు
ఆశీర్వాదింపగా నిదెవచ్చిరి ॥శ్రీ॥

15

ముత్యాల ముగ్గుబెట్టి
రంగవల్లికల వేడుక నింపుచు
నృత్యాలుసేయు చెలులు
వినుతించు కృతులు సత్కృతులారగా ॥శ్రీ॥

16

బ్రహ్మాండ మనెడు తొట్టి
వేదాలు పగ్గాలుగా కట్టిరి
బ్రహ్మాది దేవతలును
పట్టి ఊపిరి నింగికంపింపఁగా ॥శ్రీ॥

17

పవనుండు వీవఁదొడఁగె
అగ్ని ముకుళితహస్తుఁడై యుండఁగా
సవనాలు పూలు గురిసె
వసువు లందఱువచ్చి పూజించిరీ ॥(శ్రీ)॥

18

మంగళంబులు మ్రోయఁగా
తూర్యముల్ కైవారములు సేయఁగా
రంగారు నీపర్వము
ఉంరాలిపాళవి వినుతించెను ॥(శ్రీ)॥

సురటరాగము ఆదితాళము

శౌరివినుమ తత్వచరితము జేరి
నిజధర్మమింది మదిని మీరి
పారమార్థిక చ్యుతుఁడుశరీరి
మాయతోఁ బ్రపంచము జేరి
సారహీన సంస్కృతిలోన జారి
ప్రకృతిలోఁబడి వైరి
వారములకుఁ జిక్కి నరుఁడై
దారపుత్రులో యనుచు మూర్ఖుఁడై వారి
హితమరయుచు పరము కరిగెడు
దారేమి నారయుక యవిద్యను ॥శౌరి॥

* ఇది అధ్యాత్మ రామాయణములో "చేరి వినవె శౌరిచరితము గౌరి" అను వరుస.

2

మట్టి వంటి తనువు
స్థిరమని
పట్టి ప్రేమ విడవు – దీని
గుట్టు తెలియ లేవు – దేహము
పట్టిరోగముల నెలవు – ఇది
పుట్టిమెఱపు రీతి దోచిపోవును
ఇట్టిమాయమగుచు నొక్క త్రుటియే
పట్టదు నిక్కము నిజరూప మెఱుగలే
నట్టినరుఁ డధోగతిఁ బడి వి
రాట్టయిన యాత్మను వివిధగతి
గిట్ట భవసముద్రమున నిడి
మట్టయిచని తిరిగి మర్త్యుఁడై
పుట్టును యథాస్థితి నింద్రియముల
తట్టు జేరుతన్ను తా నెవండను యోగదీక్ష
నెట్టు యార్థిక విషయవిరతి
మెట్టి స్వప్రకాశ భ్రష్టుఁడౌ తుద
ముట్టన్ జనఁడు జీవుడ హరియయి ॥కో౭॥

౩

కాల వశముచేత, కర్మ
కలాప భీతచేతసుఁడవై,
తేల లేక, పాతకాంబుధి
గూలి పోయితివి, ప్రేతవై
తేలి తొంటి జన్మములను గని,
జేలవై విచారపడి కడచి, యీ
లీల నిజసదనము జని గురునిగని

కీలెటింగి చూపు దెలిసి గుణ మి
ధ్యాలాలసత్వ మణంచి శమదమ
శీలాన్వితుండ వగుదు, వందే
ఫాలాగ్రంబున వేణునాద
మాలాపనంబు సేయు చక్రి, య
నాలోచిత మనస్కలీరహాస్యము
ఆలోకనే సేయ రిదెతపసు
మాలికలను ద్రిప్పుకొనిన మనసు
మాలిన్య మరుగ దెప్పుడిదె తెలుపు ॥కో॥

4

మంద బుద్ధిగాక
ఇంద్రియ
బంధములను జొఱక
మోహా
స్పందితుండు నగుచు చెడక
డిండివిషయు విహ్వాలుండు గాక
అందరాని యామనస్కపదము మొద
లంది తృప్తిబొంది తానుతానై
యిందునందు నొక్కరీతి వెలింగి బ్రహ్మా
నంద పదవిగని చిత్ప్రకాశుండ వి
నిందాత్మకుండు పూర్ణుండగుణుండు
వందితుండు నిగమనుతుండు స
నందానేక ఋషుల పోలిక
నంది జడత బాసియుండు న
మంద దివ్యసుఖము జెందు జన్మల
నందబోండు యథేచ్ఛగాం దిరుగు

సందియంబు లేదు ముక్తి విధమిల
కుందకను కృతార్థుఁడై చనుము ॥కో॥

5

ఆదియందు నీవె
ఆయ
నాది యందు నీవె
యిటుపై
యాదిమధ్య లయుఁడు నీవె.
నాదమై యనంత మహిమా
పాదుడై తనువు గలిగిన పోయిన
బాధితుండు గాక శిథిలఘోరప్ర
మాదమౌ యవస్థలుడిగి జ్ఞానో
పాధికుఁడ వగుచు స్వప్రకాశమతి
మోదావహము నైన తన్మయ
సాధకమున నగుపడెడు వద
చ్ఛేదం బైన ప్రతిపదార్థ మ
భేదబుద్ధి తానుగాగ వి
వాదమణఁచి యంతరాత్మ "సోహం"
పాదద్వయము జపముసేయ కృత
సాధకుండు జ్ఞానమూర్తి యెచ్చట
పాదముంచు నచ్చట స్వారాజ్యమగు ॥కో॥

6

పంచభూత మయుఁడు
ఈశ్వరుఁ
డంచు తెలియు నరుఁడు
తానదె

యంచు చెప్పగలఁడు
తనుతాఁ
గాంచి యేమఱియు నతఁడు వీ
క్షించు నీమహాయజాండభాండము
మంచుబిందువో యన పరి
కించు, సమంచితమగు చరాచరము లెదఁ న
ర్థించి, మేఘములలోన మెఱసి వ
ర్షించి, నదీసలిలమై పర
తెంచి, కుసుమ సౌరభముల
పొంచి, ఉండు కోటిలోపల న
టుంచి, రవియై రవికంటెను
మించి, యొక్క అణువై భువి కవత
రించి, కోకిలంబునయి వనముల ధ్వ
నించ, పాటపాడి తానె సకల మ
టుంచు, నెంచు విశ్వరూపముగ ॥కో॥

7

ఈ రహస్యమింకు
దెలిసిన
వారె యోగులందు
ముఖ్యులు
ధీరులిందు నందు
తెలువఁగ
గోరుచుందు రందందు
ఈ
దారి నెనసి నితరులు తరింపఁగను సొం
పారఁ దలఁచి ద్వివేదివ్యాను ముట్టి

దారుణమైన తమ సుప్రకాశమైన
తీరున పవిత్రుఁడు హరి ప్రణవా
కారుఁడైన ఆ ఖై లలీగురుం
డీ రాదాంత మంత ఉమ ర
లీపాకవి కొసంగె భక్తై
కారంభ విదూరులకును సం
సారాగ్ని నిమగ్నులకుఁ దెలియ
నేర దిది, యమేయ దివ్యా
స్ఫారం బైన సువి
చార మతీంద్రియోరుసం
స్కార చారువేదాంత తత్త్వార్థ వి
ద్యారాజ పదము బొందు మట ॥కోరి॥

ప్ర బో ధ ము

పైన ఆకాశంబును క్రిందనేలయుగల యీ పంచభూతాత్మక మహా ప్రపంచమునందు చీఁకటిచే కప్పఁబడి మాయా మయాత్మకమైన మహా తమోవారాశిని శర వేగముగా కొట్టుకొనిపోవు కాలవాహినికి గురియై ఏదో అనంతా గాధమైన నిమ్నసోపానములకు దిగిపోవుచున్న యీ భయంకరమగు జీవిత సర్వస్వమునందు మానవుఁడు జడుఁడై సంక్షుభిత మనస్కుఁడై తేల్చుకొనలేని ప్రకృతి బంధములకుఁ జిక్కి తుదకు గడ్డిపరకకైన కొరకాక కామాదుల కాశ్రయమై అహంకార మమకారములకు నిలయమై విషయాల కాణాచియై పూరింపరాని తృష్ణచే తలఁబడి వగగూలి కరగి నీరై పోవుచున్నాఁడు. మట్టై యెగిరి పోవుచున్నాఁడు. అయ్యో! ఇదియేనా మానవుని పర్యవసానము? కాదు. అస్థిమాంసవసావికారమైన మానవుఁడు మృత్తికారేణు సముదాయమున ప్రోగుపడిన సచేతన సనాతనాధిక దివ్యవ్యక్తి శబ్ద స్పర్శ రూప రసగంధాత్మకంబగు పంచీకరణములమధ్య మహా తేజో విరాజితములై విలసిల్లు మేఘాలలోని మెఱపులవలె ప్రదీప్తి గాంచుచున్నను, ఆవరణ విక్షేపాత్మకమైన జడప్రకృతి కాస్పదమగు అవిద్యచే ప్రచ్ఛన్నమై, ప్రభిన్నస్వరూప నిష్పత్తిగాంచి కించిదజ్ఞత్వాది గుణవిశిష్టమై వాసనా వేశితమై, నానావిధ కర్మకలాకలాప మలీమసత్వమును జెందుచున్నది.

ఇది మాటలచే, యుక్తులచే, మదములచే, వేషభూషలచే వదలునదిగాదు. అచంచల మగు మహాతపోదీక్షాదక్షమైన జ్ఞానశక్తి సాధనసంపత్తి అధ్యాత్మిక యోగ విద్యావిమానారూఢమగు తేజస్సు

నిర్వికల్పమగు నిష్ఠా నిమీలిత లోచనాంతర్గత సుషుమ్న మార్గమహత్తర జాజ్వల్యమాన మానిత ప్రభాపటలము ఏకాగ్రత, పవిత్రతర శౌచశీలాచారా వికార సుస్థిర సముపాసనోపాసిత సూనృతవ్రతమందలి లక్ష్యము లక్ష్యాంతావశ్యకములు. ఇవి లేక మెట్టవేదాంతములు రౌరవాది నరకానలములకు దారితీసి మాడ్చి, బూడిద గావించును, అధోగతి ముట్టించును. ప్రజలయెదుట మాయగాని పరాత్పరునియెదుట కాదు. కూటికై కోటివిద్యలున్నను, బ్రహ్మవిద్య పవిత్ర ప్రవర్తనముపై పునాదులుపెట్టి ఉన్నది. ఆ నిగూఢసత్యము తెలిసి, తెలివి తెచ్చుకొని జితేంద్రియుడవై, అవాఙ్మానసగోచరమైన ఈశ్వరసాక్షాత్కారముకైన అడ్డులు చాపుము. నేలంబడినను, తిరిగి యత్నించి ప్రాకి, పడరాని కష్టములపడి పడయంగోరుము. అప్పుడే నీ కర్మబంధము తెగును. నీ జీవ రహస్యము తెలియవచ్చును. నీ మరుగు గోచరమగును. నీవు తెర కావల నున్నావు. నీ మాయతెర ఎత్తినంగాని, నీలోని నిజము నీకు తెలియదు. తెలియని అంశములను తెలిసినవానివలె తెంపరివై తెగవాగుచున్నావు. పెద్ద ఆర్భాటములు చేయుచున్నావు. ముక్తకంఠముతో దశదిశాంతములు మార్మ్రోయునట్లు గర్జించుచున్నావు. అయ్యో! నీ రక్తనాళములు బ్రద్దలై పోయినవి. నీ జీవనపుటోలములు వసివాడిపోయినవి. నీ ప్రాణములు సొమ్మసిల్లినవి. నీవు లోలోపల కుమిలిపోవుచున్నావు. మొత్తుకొనుచున్నావు. నీకు పశ్చాత్తాపము రాలేదు, భీతి జనింపలేదు. కాని నీవొకవీరునివలె రక్తసిక్తావలేపనమైన బ్రతుకలో పడి, వెర్రివెర్రి వేదాంతము వట్టికుండవలె పాడుచున్నావు; ఆడుచున్నావు. నీ అవజ్ఞత నీవు గ్రహింపలేకపోవుచున్నావు. నీకు నీ నిజము తెలియదు. నీవు అజ్ఞానాంధకారమున నీ ఆత్మను నశింపంజేసికొన్నావు. నీవింక లేవు, లేవు. ఓ పామరుండా లెమ్ము-మేలుకొనుము. నీవు నీదైన చోటు వెదకుము. నీవమృతత్వమును పొందుమార్గ మూహింపుము. రేపు మహాగాధజనకమైన

మృతి నీ ముంగర లంగరు వేసి నిన్నాచికొని వాయు వేగమున గొనిపోవ సమకట్టియున్నది. ఆ రంగము గడచు నుపాయ మాలోచింపుము. నీవు అసలు శూన్యము-నీశూన్యములో నీవు సద్రూపావ త్తిని సంపాదింపుము అదే అమృతము. అదే మోక్షము, అదే నీవు-అదే దారి. అదే మా ప్రబోధము. అదే గమ్యస్థానము. అదే సార్వజనీనమైన నిర్వాణము-అదే శాంతి. ఓమ్ శాంతి-శ్శాంతి-శ్శాంతిః.

ధ్యానమం

ఈ భూమి ఆ సూర్యుఁడు నక్షత్రాది మహాపదార్థములన్నియు తపస్సు చేయుచున్నవి. అవి మీరు విన్న వినఁబడును. ఈ సంగతి వేదము ఖురానుకూడ చెప్పినది. గొప్ప గొప్ప మానసిక శక్తు లపేక్షించువారు నెత్తి నేల మోపి తపస్సు చేయుదురు. అనఁగా భూమి లోని విద్యుచ్ఛక్తి తనలో నొప్పి అనఁగా అనాహుతచక్ర మాకర్షించు నని భావము.

ప్రార్థన

గీ. జ్ఞాన మజ్ఞానములమధ్య ♦ గ్రాలునన్ను
అన్నపానాలకై యంగ ♦ లార్చు నన్ను
బహుళ తాపత్రయంబులఁ ♦ బడయునన్ను
దుఃఖ చితికిం ధనంబునై ♦ దొరలు నన్ను
ఎటులఁ గాచెదొ నీలోన ♦ నెటులఁ జేర్చి
కొందువో దేవ నేను నీ ♦ యందె భార
మాని యర్థించుచుందు రే ♦ యం బగళ్లు
నిన్న వీక్షించుచుందునే ♦ తెన్నుకన్ను

మలిపి చూచిన నీరూపె ♦ తెలియుచుండు
నిలిచి కాంచిన నీ కాంతి ♦ వెలుఁగుచుండు
పిలిచిచూచిన నీపేరె ♦ పలుకుచుండు
నీవె సకలంబు నీయందె ♦ నేను గలను.

....

వెడలఁజాలని పాతాళ ♦ వీథులందు
చేర నేరని యాకాశ ♦ సీమలందు
ప్రాకనోపని జలధిగ ♦ ర్భములయందు
నీవె యున్నావు నాయందు ♦ నీవు లేవె.

....

సాంధ్యరాగంబులందును ♦ మస్సుల దు
కిసలయంబుల నెఱ్ఱని ♦ ప్రసవములను
సానువులఁ బాఱెడు నదీ ♦ సలిలమందు
తరుచు నాగుండెలోని ర ♦ క్తమును పిండి
పూత పూసితివా లేక ♦ పుడమి నన్ను
బెట్టు కష్టాల నేలెక్కఁ బెట్టు నెడల
ఏది విశ్రాంతి నీ ధ్యాన ♦ మే సమాధి
ఏది యవధి నీపూజె య ♦ భీష్టసిద్ధి
వేరు గత్యంతరము లేదు ♦ వెదుక రాదు—

... ...

శాంతి గీతాలు పాడు శ ♦ కుంతలములు
ప్రకృతి సతి దిక్కులను తలఁ ♦ బ్రాలు జల్లు
నగములాగిలేచి నీ మహోన ♦ న్నతికి మ్రొక్కు
ఎల్లలోకాలు నీ యుండు ♦ లేను నీకు
పాదసేవకు నైనను ♦ పనికి రానె.

వెఱచి కాపాడుమనుట క ♦ క్కఱకురానె
చూడుమీ నన్ననుటకు నో ♦ చుకోన లేదె
రమ్ము నాలో వసింపు మా ♦ లస్యమేల
రమ్ము నా యెట్టయెదుట కూ ♦ ర్యామ్ము లేల
తే పనునది లేనేలేదు ♦ లేదుతండ్రి.

ఇట్లు నానావిధముల నీశ్వరు నుద్దేశించి ధ్యానించవలయును. ఆ ధ్యానములోఁ గరగి నీరైనట్టు లూహించవలయును. అందే యుపదేశమంత్రము పఠించవలయును.

నిద్రించునప్పుడీ ధ్యానము తన శ్వాస కప్పగించి యదే చేయుచున్నదనుకొనవలయును.

ఇట్టి సాధనము కర్మవాసనాసహితమైన పాపపంకిలమును సర్వాత్మనా తుడిచివేయును. బురదనీళ్ళ నిండుబగింజ విఱిచివైచినట్లు మంత్రమెల్ల దోషములను హరించును. మంత్ర మన నీశ్వరరూపనిష్పత్తినిఁ దెలుపు బీజాక్షరములు. అవి యుపదేశమంత్రమున విశేషముగ గలవు.

ధర్మము

సూర్యుఁడు చంద్రుఁడు భూమి నక్షత్రములు సముద్రము మున్నగు చరాచరములు మన యుపదేశమంత్రమునే జపించుచున్నారు. వారును మీవలెనే తరించుటకు తపస్సు చేయుచున్నారు ఆ తపస్సు మీ తపస్సులో వినఁగలరు.

ఉపదేశ మంత్రముయొక్క అర్థము "జ్యోతిస్స్వరూపమైన నీశ్వరు నెట్టయెదుట నాత్మాకృతి సాక్షాత్కరించుట కాహూయమానము" అంతర్లీనమైన సంకల్పమని యెఱుఁగవలయును.

దీక్ష

ఈ దీక్షకే సాధనమనిపేరు ఈ సాధన వాచామగోచరమైన యీశ్వరుఁడు వాని సృష్టియొక్క రహస్యమను సినుపపెట్టెకుఁ దాళము

వంటిది అట్టి తాళముతో నిప్పక గొడ్డళ్ళతోఁ గొట్టినట్లు కబుర్లు ధ్వనులకేగాని క్రియల కక్కరకు రావు.

ఇట్టి యీ సాధనలో సంపూర్ణస్థాన మలంకరించినవారు శ్రీమహమ్మద్ రసూల్‌ప్రవక్త. పూర్వము శ్రీకృష్ణులు మహమ్మద్ వారు "మేరాజ్" అనుపేరను శ్రీకృష్ణులు విభూతియోగమను (భగవద్గీతలలో పదియవ అధ్యాయము) పేరను తమతమ సాధనలను విశదీకరించిరి. ఇవే సాధనతత్వములోని పరమ నిగూఢములగు సూచనములు కాని సూత్రభాష్యమువంటి మహాతత్వగ్రంథము రచించిన శంకరస్వామి కూడ విభూతియోగమన నేమో గ్రహించలేకపోయెను. కాని రామతీర్థుని నిర్యాణము అనఁగా నాతఁడు దేవుఁడని భూమిని వాయువును అగ్నిని ఆకాశమును అహస్సును ఉషస్సులు కౌంగలించుకొనఁబోవుచుండెడివాఁడు తుదకు ఆపస్సులపై ప్రేమ పట్టలేక కౌగలించుకొనబోయి గంగలోఁబడి చనిపోయెను దీనినిఁబట్టి యీతఁ డొకింత యెఱుంగునేమో యని తోఁచెడిని, గీతలలోని అసలున్న మర్మమే విభూతియోగము తక్కినవి వట్టితుక్కు ఏమందురా శ్రీకృష్ణుఁ డదే సాధన చేసిచేసి అనఁగా ప్రపంచములోని ఘనాఘన పదార్థములు నేనేయని సాధన చేసిచేసి మహాఘనుఁడై అర్జునునకుఁ విశ్వరూప సందర్శనమను పేర త్రిలోకములు జూపగలిగెను. ఇది గీతలలో 11వ యధ్యాయము విభూతి 10వ యధ్యాయము అనఁగ ఒకటి సాధన (Practice) రెండవది (Display) ప్రదర్శనము కావున విభూతియోగము శ్రీకృష్ణుని మహాత్మ్య విశేషములే కావు. సాధన విశేషములు అదేదారి యిది యెవరును ఎఱుంగఁజాలకున్నారు. కాని మహమ్మదువారి "మేరాజ్" గ్రహించినవారు కొందఱున్నారు. కావుననే మహమ్మదీయ తాపసులు అత్యద్భుత మహాశక్తులు తృణప్రాయముగా సాధించి చూపఁగల్గుచున్నారు.

ప్రార్థన

౧

సకలాంతర్యామివై సకలభూతములందు లయమై సకలవస్తు స్వరూప సాక్షాత్కారముచేత నీ నిజరూపము లోకమునకు వెల్లడించు నీ వినిర్మల దివ్య తేజోవిరాజిత మహామహనీయ మార్తాండ మండలము మావైపు మరలించి మా చిరకూర్చిత పూర్వకర్మ మలీమసములను చీకటిని బరిమార్చి స్వచ్ఛమును కళంకరహితంబును మిక్కిలి పవిత్రీభూతమును నైన నీ విజ్ఞానము నీ నిజారాధనము నీ ప్రపత్తి మాకు ప్రత్యూషము ప్రసాదించుము స్వామి. మేము పామరులము, దీనులము, తెలివిలేనివారము – నీ అపారపారావార సదృశమైన దయావృష్టి మాపై కురిపి మమ్ము నీవైపు మరలించి మాదృక్కులను కేంద్రీకరించి మాకెప్పటికిని తరిగిపోవని నీ భాగ్యమును లక్ష్యమును, నీ నిష్ఠను, నీ ధ్యానమును, ఏకాగ్రతను ప్రసాదించుము తండ్రీ. మమ్మన్ని విధాల కాపాడుము రక్షించుము నిన్నే మేము శరణ్యము వేడుచున్నాము; నిన్నే మేము గతి యని భావించుచున్నాము; స్వామి, ఈశ్వరా, తండ్రీ! కరుణించుము. నీకు నమస్సులు.

౨

ఓస్వామీ! నీవు అనంతుడవు. అప్రతిహతుడవు. అతీంద్రియుడవు. ఆకాశాది పంచమహాభూతంబులను, సూర్యచంద్రాది నక్షత్ర మండలములను, దిగ్దిగంత బ్రహ్మాండభాండంబులను, సచరాచర భూత కోటిని, సృష్టించి మహాపదార్థములలో నిండి నిబిడీకృతమై, యన్నిటికి సాక్షివై నీవే ప్రకాశించుచున్నావు.

స్వామీ! నీవు ఈశ్వరుడవు. సచ్చిదానంద స్వరూపుడవు. సగుణ నిర్గుణాత్మక పరబ్రహ్మ చైతన్య మహా తేజోవిరాజితుడవు. నిన్నే

రుంగుట కెవరికి సాధ్యంబుగాదు. ఎవరికి గోచరంబుగాదు. స్వామీ! నీయందీ యనంతాకాశంబును, ఈ చతుర్దశభువన బ్రహ్మాండ భూత కోటియు, రేయింబవళ్ళతో గూడిన కాలవాహినీ శతంబులును, దేవ దానవాది మర్త్యకోటియు, దివియును, అమృతంబును, ఆదిత్యులును, ఆదిమధ్యాంతర లయంబగు శూన్యంబును, సద్రూపాత్మకమైన తేజస్సును, సాంఖ్యాదిప్రభూత భాసుర పరము, మహానుహిమా పదార్థంబులును, యోగవిజ్ఞానాది యజ్ఞపురుష స్వరూపంబులును, అగ్నియు, ఆపస్సును, వాయువాది సూక్ష్మాతిసూక్ష్మత్రసరేణు సముదాయంబును సర్వంబును, అణగి మణగి నిగూఢమైన నీయందు రూఢమగుచున్నవి తండ్రీ! జగజ్జ్యోతి స్వరూపుడవైన నీవే, సమస్త భూతజాలముల యందు కేవల మంతర్లీనమై, అభూత భావిభావద్యోతకమై, అమలమై, కలుషాపహమై సావరజంగమాత్మకమై, మాయందు ప్రవేశించుము తండ్రీ! మాకు నీ నిజరూపము, నీ యథార్థమైన వెలుగు, నీ యగాధమైన సత్యము, నీ పరతత్వము, నీ యసంగతమైన, దేదీప్యమానమానితమైన తేజస్సు, సాక్షాత్కరింపుము స్వామీ! సదసత్పదార్థముల కవ్వలై, మాయ కతీతమై బ్రహ్మాండాది భువన విరాజమానమైన నీ తేజస్సు, నీ నిష్కళంకమైన, నిరీహమైన, నిష్ప్రతియోగికమైన, నీవిజ్ఞానము, నీ సోయగము, నెలయందు వెన్నెలయై, దిక్కులందు రూఢమై పాతాళంబుల దూరి-నభములపై కెగసి, అంతరాళముల భేదించి-పంచ భూతాత్మకమైన ప్రకృతిని దాటి చీకటిని గడచి-వెలుగులో వెలుగై-నభముపై నభమై-శూన్యములో గలిసి శూన్యమై శాంతిస్వరూపమున విరాజిల్లు నీవు నీ మహిమాస్పద సర్వశక్త్యాత్మక పవిత్ర తేజస్సు-ఆ వినిర్మల వికాస విశ్వరూపము-ఆ నిరీహ నిష్కళంక-నిరవద్య-నిష్ప్రతి యోగిక-నిరాలంబ నిత్య సత్యప్రత్యగభిన్న పరమాత్మ తత్వము-నీ అసదృశ అవాచ్య-అసామాన్య అనూనాధిక మహా గంభీరాకారము-

నీ పవిత్ర ప్రపుణ్యా దివ్యగాత్రము-నీ కళ్యాణ గుణగణ ప్రభాభాసితము మా కెరింగి-పుము తండ్రీ!

మృద్దారు శిలాపరివేష్టిత నామరూపాత్మక విశ్వ విశ్వంభరాచ్ఛిన్న అభిన్న ప్రతిపాదక ప్రకృతి కవ్వలనున్న నేకాకృతివగు నీవు సుజలజలనిధి వ్యామోహిత, తరంగమాలికాంతర్లీన ప్రణవైక సుధాగాన సముపాసనోపాసిత తుషారపరంపరలయందు నీవు; నిరలంకృత విభీత సంక్షుభిత నితాంత మహోపద్రవ పాతాళ నిమగ్నసోపాన పంక్తిలో నీవు; ధగద్ధగిత జాజ్వల్యమాన మహాభీభత్స భగ్నాగ్నిమండల మధ్యావకాశ ప్రభాపటల ప్రదేశ విహార విలాస లాలస విలసదసమాన ప్రళయ ఝంఝామారుతములయందు నీవు; నిమీలిత ప్రసవ సువాసనావాసిత గంధవహ కదంబములపై నెక్కి తెక్కలల్లార్చి నేర్చిన గీతికా ప్రకాండము లాకాశావృత నిశాకన్యకా నీల నీరద సన్నిభ చేలాంచలముల జారు దగ్ధ తమస్సముదాయము పటాపంచలు గావించు నుషాదేవి కర్ఘ్యమిచ్చు పక్షుల వాక్కులయందు నీవు; ఈశసూత్ర విరాట్ వేషాది యక్షరాక్షస మరుదింద్రాగ్నివిష్ణు, భైరవ మైరాళమాది మహాఘోర ఘనదేవతలయందు నీవు; స్నిగ్ధ ధూళి ధూసర సంమిళిత దిగంతవిశ్రాంత ధూమకేతు నిపాత ప్రచలిత ప్రమాణ పరికర పరంపరలయందు నీవు; నీవులేని నిలయము-నీవులేని స్థితి-నీవులేని రక్షణ లేదు.

నీ తలపై చుక్కలు తలబ్రాలు జల్లుచున్నట్లున్నవి. మంద మలయమారుతములు వీవనలు విసరుచున్నట్లున్నవి. రేయింబవళ్ళు, సూర్యచంద్రులు హారతి పళ్లెములై నీరాజనము లిచ్చుచున్నట్లున్నవి. మేఘగర్జారావములను మృదంగములు కాలనాథుడు మీటుచుండ ప్రకృతికన్యదిక్కుంభికుంభములపై నెక్కి గజ్జెలందెలు ఘల్లు, ఘల్లుమని మ్రోయు నాట్యపాటవము జూపుచు నీ నామము శ్రవణ శ్రావ్యముగ

నెలుగెత్తి ముక్తకంఠమున నుడువుచు మోళ్ళను చిగురింపచేయుచున్నది, ఆహా! మేము నీ సహజసౌందర్యములోని యొక నెరసైన, నొక్క అణువైన, ఒక్క లేశమైన నెఱుగుముగదా! చూడలేముగదా! వినలేము గదా! స్వామీ! నీ నెలవు, నీ నిజరూపము. నీ వినిర్మల విశాల విద్యాప్రపంచ సౌభాగ్యము, నీ కాంతి, నీ ప్రతిభా ప్రపుల్ల లావణ్య మహావారాశి, నీ ధామము, నీ నియుక్త నికేతనము, నీ ఋజుమార్గము మా కగుపర్చుము స్వామీ! నీవు మా అజ్ఞానాంధకార విరచిత కలుష జాలములకు కర్మసాక్షివై, నానావిధ కోప తాప తమో మలీమస మహాసముద్రము దాటించు నావవై, కర్ణధారుడవై ఎడతెగని తాపత్రియ దురంత దుఃఖ ముఖ దురుద్యోగ నికాయములను రూపుమాపు సిద్ధాంజనమువై, బాసటవై, బంధువై, ఆప్తుడవై. అన్నివిధాల తోడ్పడుము తండ్రీ!

మేము సంసార మహా గాఢాంధకార మహార్ణవంబున మునిగి, విగళితమై, పతితమై, గమ్యమాన మనస్సంధానులమై, నిరవకాశ నితాంత తమస్సంస్మృతిని బడి, దారి గానలేక నీ కరుణకై నీ కటాక్ష వీక్షణములకై వేచి, నీకై దోసిలొగ్గి నీ యాశీస్సును గోరి పడియున్న, నిరీక్షించుచున్న మమ్ము, మా సంతతిని కాపాడుము. తండ్రీ! నీవు కరుణాళువు, దయాళువు, దీనరక్షకుడవు, దేవాదిదేవుడవు. స్వామీ! నీవే మాకు దిక్కు. నీవే మా శరణ్యము, నీవే మాకు జీవిత సర్వస్వము. నీకు మా నమస్సు లగును గాక! రక్షింపు తండ్రీ!

783 UMA
Acc No 4923

ఈశ్వరుండు

గీ. అవని సృజియించినట్టి వి ♦ శ్వాత్మకుండు
మానవులకన్ని ఎడల తో ♦ డ్పడెడువాఁడు
ఊహలకు నందనట్టి మ ♦ హోన్నతుండు
ఈశ్వరుఁడు మాకు నెప్పుడు ♦ హితము గూర్చు.

గీ. పంచభూతంబు లెవ్వాని ♦ వాసగృహము
పరగ నక్షత్రలోక మె ♦ వ్వాని పథము
భానుచంద్రు లెవ్వనియాజ్ఞ ♦ బాయకుంద్రు
అతని నీశ్వరు సేవింతు ♦ ననవరతము.

గీ. రాత్రియందున నెల వెల్గు ♦ గ్రాలజేసి
పగటి యందున భానుని ♦ పంపి యెల్ల
జంతు జాలంబులను గాచు ♦ సర్వమయుఁడు
నీశ్వరుఁడు మాకు దోడ్పడు ♦ విశ్వమందు.

గీ. ఆకు పచ్చని కొమ్మకు ♦ నందమైన
నెఱ్ఱని సుమంబు కల్పించు ♦ నెమ్మొకాఁడు
శుక్తిగర్భాన ముత్యాలు ♦ జొనుపు నట్టి
ఈశ్వరుండిచ్చు మాకు న ♦ భీష్టసిద్ధి.

నమస్తే! నమస్తే! నమః

మంత్రపుష్పం

సహస్ర శీర్షం దేవం విశ్వాక్షం విశ్వ శంభవం
విశ్వం హుస్సేన్‌షా సద్గురుం దేవం అక్షరం పరమం పదం
విశ్వత పరమానిత్యం విశ్వం హుస్సేన్‌షా సద్గురుం హరిం
విశ్వమే వేదః పురుష తద్విశ్వముపజీ పతిం
పతిం విశ్వ సాత్మేశ్వరగం శ్వాశ్వతగం శివమచ్యుతం
హుస్సేన్‌షా సద్గురు మహాఘ్నేయం విశ్వాత్మానం
హుస్సేన్‌షా సద్గురు పరంజ్యోతిరాత్మా హుస్సేన్‌షా సద్గురు పరః
హుస్సేన్‌షా సద్గురు పరంబ్రహ్మ తత్వం హుస్సేన్‌షా సద్గురు పరః
హుస్సేన్‌షా సద్గురు పరంధ్యోతాధ్యాస్నం హుస్సేన్‌షా సద్గురు పరః
యచ్చకించ జగత్ సర్వం దృశ్యతే శ్రూయతేపివ
అంతర్ బహిశ్చత స్సర్వం వ్యాప్యం హుస్సేన్‌షా సద్గురు స్థితః
అనంత మవ్యయం కవిగం సముద్రయం తం విశ్వశంభవం
పద్మకోశ ప్రతీకాశ హృదయంచ ప్యదో ముఖః
అథోనిష్టా విధః శాంతేనాభ్యాము పరితిష్టతి
జ్వాలమాలాకులంభాతి విశ్వశ్య యతనం మహత్
పంత్తగుంశిలా భిస్తులంభిత్యాకోశ సన్నిభం
తస్యాన్తే సుషిరగుం సూక్ష్మం తస్మిం సర్వం ప్రతిష్టితం
తస్య మధ్యే మహాన్నగ్ని విశ్వార్చర్ విశ్వతో ముఖః
సోగ్రభుగ్ విభజింతి ష్టాన్నాహార మబరః కవిం
తిర్య గూర్ధ మధశ్శాయి రశ్మయిస్తస్యసంతతః
సంతాపయతి సందేహ మాపాద తలహస్తకః
తస్య మధ్యే వహ్నిశాఖా అణియార్ధ్వ వ్యవస్థితః
నీలతోయద మధ్యస్తద్ విద్యుల్లేఖన భాస్వరః
నీవార సూఖవ ర్తన్వీ పితాభా సత్యణుపమా
తస్య శిఖాయా మధ్యే శ్రీ హుస్సేన్‌షా సద్గురు వ్యవస్థితః
స బ్రహ్మ, సశివ, సహరిచ్చేంద్ర శ్రీ హుస్సేన్‌షా సద్గురు పరఃబ్రహ్మసోక్షర
పరమ స్వరాట్

నారాయణాయ విద్మహే శ్రీ హుస్సేన్‌షా సద్గురు స్వరూపాయ ధీమహి
నారాయణాయ విద్మహే శ్రీ హుస్సేన్‌షా సద్గురు తనయా మధీమహి
విరాట్ పురుషాయ విద్మహే శ్రీ హుస్సేన్‌షా సద్గురు స్వరూపాయ ధీమహి
విరాట్ పురుషాయ విద్మహే శ్రీ హుస్సేన్‌షా సద్గురు తనయాయ ధీమహి
తన్నో విష్ణు ప్రచోదయాత్.

DR. UMER ALI SHAH : TELUGU POET OF ANDHRA

"A really great man has ideas always greater than himself." This is more true of Dr. Umer Ali Shah, the immortal poet of the Telugu language, than anyone else. He was born in March 1887 in Pittapuram, a town in the Andhra State of India.

Though he had no proper education he developed a great taste for Telugu which was not his mother tongue, and began writing verse when he was a teenager. The qenius of the boy was at once recognized by Telugu scholars and his fame grew as a poet by the time he was 18.

He wrote plays in Telugu which can only find a parallel in Shakespeare's. Many Hindu poets and scholars began to pay tribute to this Muslim poet of the Telugu language and regarded him as a itern-poet in the Carlylian sense of the word.

His writings took a new shape in all branches of literature. Besides poetry, he wrote novels, plays and essays which excelled the writings of the renowned Telugu scholars of the twentieth century, and soon his works found a permanent place in the annals of Telugu literature.

Today he stands alone like a pole star guiding those who are interested in Telugu literature, and he is acknowledged as their great master who brought a change over literary forms in Telugu.

He also made fresh departures in almost every form of literature. His poetry has no parallel in Telugu, despite the great writers whose works no doubt come nearer to his standard, and, yet, lack that charm and cadence, lucidity and masterly style both in narration and criticism.

His vast knowledge of Sanskrit in which language also he was a scholar, contributed effectively towards his prodigious efforts in Telugu. With his contribution Telugu literature would be nowhere as rich as it is today.

What Shakespeare is to the English, what Dante is to the Italians, what Dr. Iqbal is to Urdu speaking Muslims, Dr. Umer Ali Shah is to the Hindus of Andhra.

His writings have no other parallel, as I stated before, in any other literature of the world, because they are the creation of one man. He had to his credit such a vast bulk of written work in all literary forms that no one author in English or any other language could have produced

But alas! It is confined to Andhra, and Andhra only, and, its great merit lies hidden outside the state even in India, not to speak of foreign countries.

Yet his reputation, by a curious twist of fate. soared aloft.

In 1936 the International Academy of America confirmed upon him the degree of doctor of literature for his thesis in Telugu. For a man with no university education to obtain such a high degree from the new world is certainly a matter of pride to the individual as well as to the province in which he was born.

His was no ordinary intellent, though he knew little English when compared to his ability in Telugu and Sanskrit

His works in Telugu are clear evidence of what he struggled for, lived for and clied for. He was out and out a nationalist purposed to reform the people around him culturally, socially, economically and politically, and accordingly he rendered yeoman service to humanity at large during that little span of his meteoric rise.

He did every thing in his capacity. His school of thought pervaded all his works and helped remove the dogmatic ideas and beliefs of the ignorant and the illiterate and led them to the supreme path of glory and virtue.

This won for him a saintly honour and he came to be regarded by all Hindus as a saint. His writings spelled the qualities of a great seer.

Though he was a Mnslim, the magnanimity of the Hindus could not deprive him of what he was in truth, nor did they (the Hindus) leave him in the lunch, but nursed his genius tenderly till it gave them the best of the life they needed. And he did not disappoint them.

Dr. Umer Ali Shah was also a social reformer in his own environs. He had reformed the Hindus' customs and manners by dint of his profound knowledge of Sanskrit and the Hindu philosophy which he had mastered.

He knew more than any Hindu scholar of his day. He could recite slokas so fluently and so correctly interpret them in Telugu that the pundits were stunned at his mastery.

All Hindus of Andhra admit that he had surpassed all in every branch of Telugu literature and he came to be regarded as the only eminent poet in modern times in that language.

His writings created a sensation throughout Telugu speaking areas both within and outside Andhra State. Indian universities adopted his works in their curricula for degree classes and no library is without his books

His political career overlapped his literary one and he was so engrossed in both that it is very difficult to think of the one without the other.

During the last decade of his life his literary fame was at its highest, while his political activities continued till his death.

He had to make many trips every year from south to north to be present in the Legislative Assembly at Delhi from the time when he was elected independently in 1935. From then on he used to repair to the hill-tops of Simla to invoke the muse and produce his master-pieces in Telugu literature, even in his political travails.

Apart from his literary activities, his political career was also remarkable. He was known as a good politician. Mahatma Gandhi accepted him as a man with sound political ideas when he was in Congress upto 1935.

He worked for the nation unhesitatingly during the Khilafat movement and was held in high esteem by all the national leaders of those times. His assembly speeches contained sound principles of integrity and magnanimity and therefore saw the press of his day.

Besides, he worked for the good of the country delivering ectures everywhere irrespective of religion, cast or creed with a

view to promoting goodwill amongst the people, for which he was adored by Muslims and Hindus alike.

When he was preoccupied with political affairs and when his literary fame was at its zenith, he was suddenly shaken by a tragic event. His beloved wife Akbarbebi died at Delhi in April 1935 when he was attending the sessions.

This shock ate into his very vitals nd he breathed his last in January 1945 after a cerebral hemorrhage in a village of Narasapur

His body was brought for burial to Pittapuram where every year congregational meetings are held for one week by his 20,000 disciples including eminent poets and scholars of Andhra State in honour of their great hero-poet and he lies forever enshrined in their hearts.

—M. N. HUDA